క్లుప్తంగా

చంద్రబాబు కూటమిని బలిజలు నమ్మరు


శివశంకరరావు

సింగరాయకొండట (మర్రిపూడి): చంద్రబాబు కూటమిని బలిజ సామాజికవర్గం ప్రజలు నమ్మరని ఆంధ్రప్రదేశ్ బలిజ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూనపురెడ్డి శివ శంకరరావు ఒక ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. 1994లో ముద్రగడ పద్మనాభం ఉద్యమ ఫలితంగా జీఓ నెంబరు 30 ద్వారా బలిజలకు బీసీ రిజర్వేషన్‌ను హైకోర్టు సమర్థించినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు జీఓను తుంగలో తొక్కి బలిజలకు అన్యాయం చేశారని ఆరోపించారు. 2014లో బలిజలను బీసీల్లో చేరుస్తానని హామీ ఇచ్చి తీరా చంద్రబాబు సీఎం అయిన తరువాత మొండిచేయి చూపించారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ బలిజలకు ఒక్క సీటు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, చంద్రబాబుకు పాలేరులా మారారని పవన్ వల్ల బలిజలకు ఒరిగిందేమీలేదని ఎద్దేవా చేశారు. బలిజ సామాజికవర్గం ఎక్కువగా రాయలసీమలో కేవలం రెండు స్థానాల్లో మాత్రమే జనసేన పోటీ చేస్తుందని కావున ఆ పార్టీని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం అని శివశంకరరావు తెలిపారు.

నేడు మంత్రి సురేష్ పర్యటన వివరాలు

సింగరాయకొండ (మర్రిపూడి): నియోజకవర్గంలో శుక్రవారం పలు మండలాల్లో జరిగే కార్యక్రమాల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారు. ఉదయం 8.30 గంటలకు సింగరాయకొండ పార్టీ కార్యాలయంలో, మధ్యాహ్నం 12 గంటలకు పొన్నలూరు పార్టీ కార్యాలయంలో, 2 గంటలకు మర్రిపూడి పార్టీ కార్యాలయంలో జరిగే పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు టంగుటూరు మండలం మర్లపాడులో జరిగే పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొననున్నట్లు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

తొలి రోజు ఒక్క నామినేషన్ దాఖలు

కొండపి (మర్రిపూడి): అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కేవలం ఒక్క నామినేషన్ దాఖలైందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. ఈ నామినేషన్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీపతి ప్రకాశం నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. నామినేషన్ సమయం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రకియ ప్రారంభమైన గురువారం ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్ తెలిపారు. వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ తన నామినేషన్ పత్రాన్ని అందచేశారు.

నేడు వైఎస్సార్ సీపీ సమావేశం

పీసీపల్లి: స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి మండలస్థాయి కార్యకర్తలు, అభిమానులు, గృహ సారథులు, వలంటీర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రైతులకు మద్దతు ధర అందించాలి

టంగుటూరు: రైతులకు మద్దతు ధర అందించాలని పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి లక్ష్మణరావు అన్నారు. స్థానిక వేలం కేంద్రంలో నూర అమ్మకాలను గురువారం ఆయన పరిశీలించారు. 1039 బేళ్ళను వేలాని తీసుకురాగా 114 పొగాకు బేళ్లు తిరస్కరణ జరిగాయి. 12 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

చిల్డ్రన్స్‌హోం పిల్లలకు అన్నదానం

పామూరు: పామూరులోని పామూరు చిల్డ్రన్స్ హోంలో పిల్లలకు గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీటీసీ గోవిందమ్మ, యాటా రాఘవేంద్ర, శేఖర్‌లు అన్నదానం నిర్వహించారు. హోం నిర్వాహకులు నూనె ప్రసాద్, వేణి పాల్గొన్నారు.

25 మద్యం బాటిళ్లు, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

పామూరు: మండలంలోని మాలకొండాపురం వద్ద ఓ బడ్డీ దుకాణంలో మద్యం, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. దుకాణంలో మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి 25 మద్యం బాటిళ్లు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ షాకీర్ పాషా తెలిపారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ


నాగులవరంలో ప్రచారం చేస్తున్న దద్దాల నారాయణ, నేతలు

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరని కుటుంబం లేదని పార్టీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని నాగులవరం, నాగిరెడ్డిపల్లి పంచాయతీల్లో గురువారం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. పార్టీ శ్రేణులంతా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు, నాయకులు సైకం ఏడుకొండలు, కటికల వెంకటరత్నం, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ పొల్ల సుబ్రహ్మణ్యం, దమ్ము కేశవలు, చెన్నక్రిష్ణ, సర్పంచ్ స్వర్ణ, ఏడుకొండలు, సైకం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: సంక్షేమ పాలనను మళ్లీ తెచ్చుకుందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి అన్నారు. మండలంలోని వెంగళాయపల్లి ఎస్సీ కాలనీలో గురువారం గడప గడపకు వైఎస్సార్ సీపీ కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. టీడీపీ పేదల గురించి ఏనాడు పట్టించుకోలేదన్నారు. పేదల కోసం నిరంతరం శ్రమించే ఒక్క ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఓబేరెడ్డి, పోలు జయరామిరెడ్డి, నరసింహం, సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం, యూత్ నాయకులు మేకల మాల్యాద్రి యాదవ్, నాగయ్య, లింగాలనరసింహారెడ్డి , పర్చూరి రమేష్, రమణారెడ్డి, అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, ద్వారశిల జయరామిరెడ్డితదితరులు ఉన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని నందనవనంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధి గురించి గురించి అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణకు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, ఎంపీటీసీ నారాయణస్వామి, గృ హసారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అకుమల్ల నాగబ్రహ్మాచారి, బీసీ నాయకులు బంకా నరిసింహులు, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమపాలన సాగిందని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని చిన అలవలపాడు కొత్తపల్లి, ఎస్సీ కాలనీ తదితర గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మందాది కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు నాగార్జునరెడ్డి, శీలం శ్రీనివాసులరెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు శ్రీహరిరెడ్డి, సిద్ధారెడ్డి, మహేంద్రారెడ్డి, పత్తి సురేష్, శివారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గొల్లపోలు ప్రసాద్, సంగటి బాబు, కొండా వెంకటరెడ్డి, రమణయ్య, వెంకటేశ్వర్లు, గురవారెడ్డి, కమతం తిరుపతిరెడ్డి, పెద్దయ్య గృహ సారథులు పాల్గొన్నారు.

పామూరు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి జగనన్ను మళ్లీ సీఎం చేసుకోవాలని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి అన్నారు. లక్ష్మీనరసాపురంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్, పోలు సుధాకర్‌రెడ్డి, మూలే కోటిరెడ్డి, మోహన్ పాల్గొన్నారు.


నందనవనంలో ఇంటింటి ప్రచారంలో నేతలు


కనిగిరి ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం


లక్ష్మీనరసాపురంలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు, నాయకులు


పీసీపల్లి: ప్రచారంలో పాల్గొన్న నేతలు


టంగుటూరు: సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

22న నామినేషన్ విజయవంతం చేయాలి

టంగుటూరు: ఈ నెల 22న కొండపి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నా, నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కోరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియపై నాయకులతో సమావేశం గురువారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి జగనన్నకు బహుమతిగా అందించాలని కోరారు. 22న ఉదయం 10 గంటలకు సింగరాయకొండ నుంచి భారీ ర్యాలీగా, టంగుటూరు బొమ్మల సెంటరు మీదగా కొండపి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయబోతున్నామన్నారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము కోటేశ్వరరావు, తేళ్ళ డేవిడ్, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, అనంతవరం సర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు, తక్కెలపాటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కొండపిని అభివృద్ధి పథంలో నడిపిస్తా

జరుగుమల్లి: నియోజకవర్గ కేంద్రం కొండపిని అభివృద్ధి చేసి చూపిస్తానని, తనను ఆశీర్వదించాలని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. జరుగుమల్లి వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో జరుగుమల్లి మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు పలువురు నాయకులతో గురువారం మంత్రి సురేష్ సమావేశం అయ్యారు. ఈ నెల 22న కొండపిలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారని, జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తిన మనోహర్ తెలిపారు. శింగరాయకొండలోని మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం నుంచి ఉదయం 9 గంటలకు భారీ ర్యాలీగా బయలు దేరనున్నట్లు పిన్నిక శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని కోరారు. కొండపి నియోజక వర్గ ఇన్‌చార్జి పిచ్చయ్య యాదవ్, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, ఉప సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు.


జరుగుమల్లి:మాట్లాడుతున్న మంత్రి సురేష్


కొండపి నాయకులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

మనమేంటో చూపిద్దాం

కొండపి (మర్రిపూడి): మనమేంటో చూపిద్దామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం కొండపిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కొండపి మండలంలోని నాయకులతో సమావేశం నిర్వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ 22న జరగనున్న నామినేషన్ కార్యక్రమాన్ని ఒక పండగలా జరపాలని, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, బొక్కిసం సుబ్బారావు, వైస్ ఎంపీపీలు, కోటరాజు, ప్రసాద్, మోపర్తి నారాయణ, ఎస్సీ సెల్ కన్వీనర్ రమేష్, కొర్నేలు, చిన్నబ్బాయి, రమణారెడ్డి పాల్గొన్నారు.

కనిగిరి అభ్యర్థిగా దద్దాల నామినేషన్


చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి చేతుల మీదుగా నామినేషన్ పత్రాలను స్వీకరిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తొలి రోజు నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులను కలిసి అనంతరం రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యన్నారాయణ చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు అందుకున్నారు. అనంతరం నేరుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్కే అబ్దుల్ గఫార్, మాజీ జెడ్పీటీసీ, న్యాయవాది రామన తిరుపతిరెడ్డి, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లులతో కలిసి వెళ్లిన దద్దాల..నామినేషన్ పత్రాలను ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్‌కు అందచేశారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, గంగసాని హుసేన్‌రెడ్డి, ఓమేగా రామిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, సిద్ధారెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి దాదిరెడ్డి మాలకొండారెడ్డి, బొట్టు శ్రీను, అంబటికొండారెడ్డి, కంటు గురవయ్య, మీరావలి, రహిమాన్, న్యాయవాదులు ఫయాజ్, సుమైర్ తదితరలున్నారు.

విస్తృత ప్రచారం చేయండి

సీఎస్‌పురం(పామూరు): పార్టీ విజయానికి అన్ని పంచాయతీల్లో విస్తృత ప్రచారం చేయాలని వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మండల నాయకులకు సూచించారు. కనిగిరి ప్రాంతంలో డాక్టర్ చెవిరెడ్డిని మండల నాయకులు జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి పలువురు నాయకులు గురువారం కలిసి మండలంలో చేపట్టాల్సిన ప్రచారంపై చర్చించారు. శుక్రవారం సాయంత్రం నుంచి మండలంలో ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ నాయకులు ప్రకటించారు. కార్యక్రమంలో పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సర్పంచ్‌లసంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, సోడా రవి చంద్రారెడ్డి, పులి శేఖర్‌రెడ్డి, ఇండ్లా బాలయ్య, పలువురు నాయకులు ఉన్నారు.


ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో మాట్లాడుతున్న నాయకులు

అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యం


టంగుటూరులో ఫేర్‌మూవ్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

టంగుటూరు: అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యంగా అగ్నిమాపక శాఖ 24 గంటలు అందుబాటులో ఉంటుందని టంగుటూరు అగ్నిమాపక కేంద్రం అధికారి రమణారెడ్డి తెలిపారు. గురువారం టంగుటూరు మండలం లోని పలు పెట్రోల్ బంకుల్లో నాలుగో రోజు ప్రదర్శనలు చేశారు. ఫేర్‌మూవ్ డ్రిల్ ద్వారా ఫేర్ ఎక్సిటింగ్ విషర్స్ ఎలా ఉపయోగించాలో వివరించారు. పెట్రోలు నింపే సమయంలో మొబైల్ ఉపయోగించరాదన్నారు.

కొండపి (మర్రిపూడి): అప్రమత్తతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అగ్ని మాపకశాఖాధికారి సీహెచ్ వెంకటరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం కొండపిలోని హ్యాపికిడ్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. తరగతి గదుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. వాటర్, ఫోమ్,వి నియోగంపై అవగాహన కల్పించారు.

కె. బిట్రగుంట కేసులో ఇద్దరు అరెస్టు


సింగరాయకొండ: ముద్దాయిలను పట్టుకున్న సెబ్ ఎస్సై దయాకర్

సింగరాయకొండ (మర్రిపూడి): జరుగుమల్లి మండలం కె. బిట్రగుంటలో ఇటీవల మద్యం సీసాలు వదిలి పారిపోయిన కేసులో ముద్దాయిలు పెద్దన్నపోయిన శ్రీకాంత్, కె. బిట్రగుంట మద్యం షాపు సేల్స్‌మేన్ పాకనాటి ఏడుకొండలును గురువారం అరెస్టు చేశామని సెబ్ సీఐ నరహరిరావు తెలిపారు. వీరిద్దరినీ ఊళ్లపాలెంలో అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామని కోర్టు వీరికి మే ఒకటో తేదీ వరకు రిమాండ్ విధించినట్లు సెబ్ ఎస్సై సీహెచ్ దయాకర్ వివరించారు.

వలంటీర్ రాజీనామా


టంగుటూరులో రాజీనామా చేసిన వలంటీర్లు

పీసీపల్లి: మండలంలోని చింతగుంపల్లి పంచాయతీలో వలంటీర్‌గా పనిచేస్తున్న ఉండేల వెంకట కృష్ణారెడ్డి రాజీనామ చేశారు. గురువారం ఎంపీడీఓ సుబ్బారావుకు రాజీనామ లేఖ అందజేశారు.

టంగుటూరు: స్థానిక 1వ సచివాలయంలో వలంటీర్లుగా పని చేస్తున్న కె. సంతోష్, డి. మాలకొండయ్య గురువారం రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంకు అందించారు. రానున్న ఎన్నికల్లో జగనన్న పేదలందరికీ అందిస్తున్న పథకాలను వివరించేందుకు రాజీనామా చేసినట్లు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

కొండపి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ క్రైమ్ శ్రీధర్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు కొండపి మండలంలోని పలు గ్రామాలని ఏఎస్పీ సందర్శించి ఓటర్లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎన్నికల సమయంలో ఏమి చేయవచ్చో, చేయకూడదు విషయాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ క్రైమ్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు వారికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కొండపి సీఐ పాండురంగారావు, ఎస్సై కృష్ణబాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీ విద్యార్థుల సత్తా


విద్యార్థులను ఘనంగా సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ సౌజన్య

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ వివిద్యార్థులు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకన్నా అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభ చాటుకున్నారని ప్రిన్సిపాల్ ఎం. సౌజన్య తెలిపారు. జిల్లాలోని 24 ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో పోటీపడిన సీనియర్ ఇంటర్ ఎంపీసీ విద్యార్థిని సీహెచ్ తులసి 967 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా సీనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థిని ఉప్పుటూరి సంధ్య 969 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థి పి. సాయిరాం 422 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినట్లు ఆమె వివరించారు. కాలేజీలో అన్ని రకాల వసతులున్నాయని, అంకితభావం గల అధ్యాపకులున్నారని వీరి కృషి వలనే ఇది సాధ్యమైందన్నారు.

నేడు సీఎస్‌పురంలో ఇంటింటి ప్రచారం

సీఎస్పురం(పామూరు): మండల కేంద్రమైన సీఎస్‌పురంలో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య తెలిపారు. ప్రచారంలో పార్టీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావులు హాజరవుతారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్.ఎంపీపీ, కోఆప్షన్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పార్టీ వివిధ విభాగాల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారంలో పాల్గొనాలని కోరారు.